# 24

# అహంకారంవలన ఆపద

## యూదా రాజైన ఉజ్జియా (అజర్యా)

## (2 రాజులు 15:1-18)

అజర్యా, ఇతడు సాధారణంగా "ఉజ్జియా" అను పేరుతో గుర్తింపబడ్డాడు (ఈ పేరు అతనికి 2 దినవృత్తాంతాములలో వాడబడింది), ఇది ఆశ్చర్యపరుస్తుంది. ఇతడు యూదాకు 10వ రాజుగా క్రీ.పూ. ఎనిమిదవ శతబ్దములో 52 సంవత్సరాలు పరిపాలించాడు (2 రాజులు 15:2).[1] దక్షిణ రాజ్యములో పరిపాలించిన వారందరిలో మనష్షే తప్ప దీర్ఘ కాలం పరిపాలించిన రాజు ఇతడే. రెండవ రాజులు ఇతనిని, "యెహోవా దృష్టికి నీతిగలవాడై ప్రవర్తించెను" (15:3ఎ)[2] అని చెబుతూ మంచి వెలుగును ప్రదర్శించాడు. అయినప్పటికి "ఉన్నత స్థలాలు" తీసివేయుటలో అతడు తప్పిపోయాడు (15:4), ఇతర రాజులు చేసిన తప్పులో ఇతను పాలివాడయ్యాడు. ఆశ్చర్యంగా, రచయిత ఇలా వ్రాశాడు. "యెహోవా ఈ రాజును మొత్తినందున అతడు మరణమగువరకు కుష్ఠరోగియై ప్రత్యేకముగా ఒక నగరులో నివసించెను గనుక రాజకుమారుడైన యోతాము నగరుమీద అధికారియై దేశపు జనులకు న్యాయము తీర్చువాడుగా ఉండెను" (15:5).

ఉజ్జియా న్యాయవంతుడైన రాజు మరియు అనేక సంవత్సరాలు పరిపాలించాడు, అయితే దేవుడతనిని కుష్ఠరోగముతో మొత్తాడు! 1, 2 రాజులతో పరిచయమున్నవారికి అది మంచిగా అనిపించదు! ఉజ్జియా మంచి రాజయినప్పటికి కుష్ఠరోగి ఎలా అయ్యాడు?

దీనికి రెండవ దినవృత్తాంతాములు జవాభిస్తుంది. మొదట, గ్రంథం ఉజ్జియా సాధించిన కార్యాలను విస్తృతంగా చెప్పి. తద్వారా జరిగిన అభివృద్ధిని అధికారాన్ని తెలియజేసింది. "అతడు ఎలతును కట్టించి, ... అది యూదావారికి తిరిగి వచ్చునట్లు చేసెను" (2 దినవృత్తాంతములు 26:2), మరియు ఫిలిష్తీయుల మీద, అరబీయుల మీద, అమ్మోనీయుల మీద, మరియు మెహూనీయుల మీద గొప్ప విజయాలను సాధించాడు (26:6–8). యెరూషలేములో, అరణ్యములో రక్షణకొరకు గోపురాలను కట్టించాడు (26:9, 10ఎ). "వ్యవసాయమందు అతడు అపేక్షగలవాడు గనుక పర్వతములలోను కర్మెలలోను అతనికి వ్యవసాయకులును ద్రాక్షతోట పనివారును కలిగియుండిరి" (26:10బి). ఆయన గొప్ప సైనాధికారులను కలిగియుండి, పరాక్రమశాలులైన గొప్ప సైన్యమును కలిగియున్నాడు (2 దినవృత్తాంతములు 26:12, 13) మరియు అతడు అనేక విధములైన యుద్ధాయుదములు కలిగి ఉన్నాడు (26:11–15). "దేవుని ప్రత్యక్షత విషయమందు తెలివికలిగిన జకర్యా దినములలో అతడు దేవుని ఆశ్రయించెను, అతడు యెహోవాను ఆశ్రయించినంత కాలము దేవుడు అతని వర్ధిల్లజేసెను" (2 దినవృత్తాంతములు 26:5) అని మనకు చెప్పబడినది.

తరువాత దినవృత్తాంతముల రచయిత ఉజ్జియా పతనమును తెలియజేస్తున్నాడు: "అయితే అతడు స్థిరపడిన తరువాత అతడు మనస్సున గర్వించి చెడిపోయెను. అతడు

ధూప పీఠముమీద ధూపము వేయుటకై యెహోవా మందిరములో ప్రవేశించి తన దేవుడైన యెహోవా మీద ద్రోహము చేయగా" (2 దినవృత్తాంతములు 26:16). ఉజ్జియా గర్వము, అతడు గొప్ప రాజైనందున అతడు మందిరములో పరిశుద్ధ స్థలములో ప్రవేశించుటకు అధికారము కలిగియున్నట్లు ఆలోచించెలా చేసింది. ధర్మశాస్త్రమును అధిగమించి, తానే ధూపము వేయుటకు హక్కు కలిగియున్నానని అనుకొన్నాడు.

ప్రధాన యాజకుడైన అజర్యా, ధైర్యము కలిగిన మరి ఎనిమిది మంది బోధకులతో కలిసి, రాజును ఎదిరించి ఇలా చెప్పారు:

> వారు రాజైన ఉజ్జియాను ఎదిరించి – ఉజ్జియా, యెహోవాకు ధూపము వేయుటకై ప్రతిష్ఠింపబడిన అహరోను సంతతివారైన యాజకుల పనియేగాని నీ పని కాదు; పరిశుద్ధ స్థలములో నుండి బయటికి పొమ్ము, నీవు ద్రోహము చేసియున్నావు, దేవుడైన యెహోవా సన్నిధిని ఇది నీకు ఘనత కలుగజేయదనని చెప్పాగా" (2 దినవృత్తాంతములు 26:18).

వారు ఎదురు చెప్పుట ఉజ్జియాకు ఆగ్రహము కలిగించినది; అయితే వారినతడు ఏదైనా చేయక మునుపే, "అతని నొసట కుష్ఠము పుట్టెను" (2 దినవృత్తాంతములు 26:19). అతడు మందిరమును విడిచిపెట్ట వలసి వచ్చినది. మరియు అతడు ప్రత్యేకంగా ఒక ఇంటిలో నివసించవలసి వచ్చనది. మంచి రాజైన ఉజ్జియా, గర్వముతో తనకు తాను హెచ్చించుకొని నందున, తనది కాదని చెప్పబడిన[3] పాత్రను తాను పోషించనందున, భయంకరమైన రోగంతో మొత్తబడ్డాడు. ఉజ్జియా పాలన యొక్క చిక్కును ఇది విడదీస్తుంది: అతని పాలనలో చాలా వరకు అతడు మంచి రాజే, అయితే అతని పాపమును బట్టి దేవుడతనిని కుష్ఠరోగముతో మొత్తెను.

## మన కొరకు పాఠాలు

### ఉజ్జియా చెడుగా ప్రవర్తించాడు

ఉజ్జియా పతనానికి సంబంధించిన బైబిలు వృత్తాంతమునుండి, దేవుని చిత్తానికి ఎంతకాలం నుండి విధేయత చూపుచున్నాము అనేది అసలు విషయం కాదుగాని, శోధింపబడటం వలనో, లేక పాపము చేయుట వలననో మనం మీనహాయించబడం. ఆ వాస్తవాన్ని బట్టి, మనం దేవునికి ఎంతకాలం నమ్మకంగా ఉన్నామనేది కాదు గాని, పాపానికి, శోధనకో మనం లోంగిపోతే, దాని ఫలితాన్ని అనుభవించాలనే సంగతిని మనం గుర్తించాలి. మనం మారుమనస్సు పొందకపోయినట్లయతే, మన పాపాన్నిబట్టి శిక్షింపబడతామని మనం గ్రహించాలి.

ఉజ్జియా తానే మందిరములో ధూపము వేయాలని కోరుకొన్నాడు. అయినప్పటికి, దేవుడు మత సంబంధమైన విషయాలలో ఆయన "ఆజ్ఞలను" మనం మార్చుటకు ఆయన మనకు అనుమతియ్యలేదు. పాత నిబంధన కాలములో, అధికారం లేని వ్యక్తి వారికి సంబంధంలేని విషయంలోనికి జ్యోకం చేసుకొనట్టయితే, వారు శిక్షింపబడ్డారు. ఆ వాస్తవం యొక్క మంచి అన్వయింపు, దేవుడు కొన్ని విషయాలు తనవరకే బద్రపరచుకొన్నాడు, ఆ

విషయాలలో కల్పించుకొనే హక్కు మనకు లేదు అని గుర్తించటమే. ఉదాహరణకు, మత విషయలలో దేవుడు కొన్ని పద్ధతలను ఏర్పాటు చేస్తాడు. మనం ఆయన పద్ధతులను ప్రక్కన పెట్టి, మన పద్ధతులను ప్రవేశపెట్ట కూడదు. మనం అలా చేస్తే, శిక్షింపబడుటకు ఎదురు చూడవచ్చును.

ఉజ్జియా ప్రాథమిక సమస్య, “అతడు స్థిరపడిన తరువాత మనస్సున గర్వించి చెడిపోయెను పోయెను” (2 దినవృత్తాంతములు 26:16). “అభివృద్ధిని బట్టి నాశనమగుట” (Ruined by Prosperity)[4] అనే పాఠమునకు ఆధారంగా క్లారెన్స్ మెకార్టెనీ Clarence Macartney, ఉజ్జియా జీవితాన్ని ఉపయోగించాడు. ప్రజలు అభివృద్ధి చెందినప్పుడు, వారి గర్వం తరచుగా వారు దేవుని నుండి దూరమయ్యేలా చేస్తుందని చెప్పటం ఆయన సందేశం యొక్క ఉద్దేశం.[5] అతడు, రాజైన నెబుకద్నేజరు (దానియేలు 4:28–37), రాజైన హిజ్కియా (2 దినవృత్తాంతముల 32:25) ఉదాహరణలు కలిపి మరికొన్ని బైబిలు ఉదాహరణలను ఉపయోగించాడు.[6] ఉజ్జియాలాగా అభివృద్ధి చెందిన అనేక ప్రజలు, వారికి వారే చట్టము, వారు ఏ చట్టాలకు లోబడవలసిన పనిలేదని అనుకొంటూ బహు గర్విష్ఠులు అవుతారు. గర్వం పాపానికి నడిపిస్తుంది, చివరగా పాపం వ్యక్తిగత నాశనానికి నడిపిస్తుంది! మనం ఏడు హేయమైన వాటిలో (సామెతలు 6:17; KJV) మొదటిదైన గర్వాన్ని విడిచిపెడదాము,[7] మరియు “నాశనమునకు ముందు గర్వము నడచును పడిపోవుటకు ముందు అహంకారమైన మనస్సు నడచును” (సామెతలు 16:18; చూడు 11:2) అని గుర్తు పెట్టుకోవాలి.

---

సూచనలు

[1]ఉజ్జియా క్రీ.పూ. 792 నుండి సుమారు 740 వరకు పరిపాలించాడు. [2]దేవుని ప్రవక్తయైన జకర్యా (జకర్యా గ్రంథం వ్రాసిన ప్రవక్తయైన జకర్యా కాదు) మాట వినుటకు ఇష్టపడినందుకు రెండవ దినవృత్తాంతములు ఉజ్జియా నీతిమంతుడని చెప్పినట్లు కనిపిస్తుంది. (2 దినవృత్తాంతములు 26:5 చూడు.) బహుశా జకర్యా జీవించినంత కాలం, ఉజ్జియా విశ్వాసంగానే ఉన్నాడు; ప్రవక్త మరణించిన తరువాత, అతడు దేవుని నుండి తొలగిపోయాడు. ఇతని కథ యూదా రాజైన యెహోయాషుతో పోల్చవచ్చును. [3]బహుశా, “రాజులు, యాజకులుగా పనిజేసిన” పురాతన సిరియా రాజులవలె చేయాలని అతడనుకొని యుండవచ్చును. (Herbert Lockyer, *All the Kings and Queens of the Bible* [Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1961], 129.) [4]Clarence Edward Macartney, “Ruined by Prosperity: Uzziah,” *The Man Who Forgot and Other Sermons on Bible Characters* (Nashville: Abingdon Press, 1956), 64-71. [5]అదే విధమైన పాపానికి విరోధంగా హెచ్చరించిన ద్వితీయోపదేశకాండము 8:11–20ని కూడ మెక్‌కార్టెనీ సూచించాడు. [6]“దేవుని మహిమ పరచనందున” (చూడు అపొస్తలుల కార్యములు 12:20–25) హేరోదు మొత్తబడి మరణించాడు. [7]విడచిపెట్టవలసినటువంటి, అనేక రకాల గర్వాలను డేవిడ్ స్కాన్‌హఫ్ (David Schonhoff) జాబితా వ్రాశడు: జ్ఞానాన్ని బట్టి వచ్చే గర్వం (1 కొరింథీయులకు 3:18; 8:1, 2), జాతియ గర్వం (యోహాను 4:9), సంపదవలన కలిగిన గర్వం (1 తిమోతి 6:17), ఆత్మసంబంధమైన గర్వం (మత్తయి 23), మరియు స్థితికి సంబంధించిన గర్వము (మత్తయి 23:6, 27; మార్కు 10:35–40)” (David Schonhoff, “Uzziah: A Good King Toppled by Pride,” in “Kings of Judah,” *Truth for Today* [January 2005]: 28).